# ఆదిలాబాద్-మంచిర్యాల



తెలుగు దినపత్రిక

# సూర్య

www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్




బుధవారం 09 అక్టోబర్ 2024,
పేజీలు 08


ఓటరు జాబితా రూపకల్పన

## సమర్థవంతంగా నిర్వహించాలి

**- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి**




**మంచిర్యాల ప్రతినిధి,అక్టోబర్ 08, సూర్య మేజర్ న్యూస్ :**

పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎం.ఎల్.సి. ఎన్నికల ఓటరు జాబితా రూపకల్పన ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, రాజస్వ మండల అధికారులు, తహసిల్దార్లతో జాబితా రూపకల్పనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎం.ఎల్.సి. ఎన్నికలకు సంబంధించి కార్యచరణ విడుదల చేయడం జరిగిందని తెలిపారు.

మిగితా...2లో

బాధితులకు సత్వర న్యాయం

## అందించే దిశగా చర్యలు

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



**ఆసిఫాబాద్ ప్రతినిధి 8 అక్టోబరు సూర్య మేజర్ న్యూస్**

ఎస్.సి., ఎస్.టి. అట్రాసిటీ కేసులలో బాధితులకు సత్వర న్యాయం అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఎస్. పి. శ్రీనివాసరావు, ఆసిఫాబాద్ శాసనసభ్యులు కోవ లక్ష్మి, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి సజీవన్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రమాదేవి లతో కలిసి జిల్లా అధికారులు, విజిలెన్స్ కమిటీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

మిగితా...2లో

## బాసరలో పటిష్ఠ భద్రత ఏర్పాట్లు.జిల్లా ఎస్పీ

**నిర్మల్ ప్రతినిధి అక్టోబర్ 8, సూర్య మేజర్ న్యూస్**



శ్రీ శారదీయ శరన్నవరాత్రి మహోత్సవంలో భాగంగా శ్రీ సరస్వతి అమ్మవారి జన్మ నక్షత్రమైన మూల నక్షత్రం కార్యక్రమాలకు పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ డా.జి.జానకి అన్నారు.సరస్వతి అమ్మవారి జన్మ నక్షత్రమైన మూల నక్షత్రం రోజు బుధవారం తెల్లవారు జామున జరుగు మహా అక్షర భ్యాస కోసం రాష్ట్రం నలుమూలలనుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తారు కాబట్టి వారి మనోభావాలు గౌరవిస్తూ వారికి తొందరగా దర్శనం కలిగేలా క్యూ లైన్లలో ఎక్కువ సేపు వేచి ఉండనీయకుండ చూడాలని సూచించారు.భక్తులు అధిక సంఖ్యలో అంటారు కాబట్టి జేబు దొంగతనాలు దొంగతనాలు జరిగే అవకాశం ఉంది కనుక నిరంతరంగా సీసీటీవీ కంట్రోల్ రూంలో సిబ్బంది అనుక్షణం గమనిస్తుంటారు.భక్తులు కూడా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఆలయ సిబ్బందితో కలసి క్యూ లైన్ ఏర్పాట్లు , పార్కింగ్ , గోదావరి స్థానాల ఏర్పాట్లు పర్యవేక్షించారు.పోలీస్ సిబ్బందికి రేపటి వరకు అన్ని సహాయ సహకారాలు అందించారని ఆలయ సిబ్బందికి చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అవినాష్ కుమార్ ఐపిఎస్, ఇన్స్పెక్టర్ లు , అర్ఐ లు, ఎస్ఐ లు, అర్.ఎస్.ఐ లు, బందోబస్తులో పాల్గొనే సిబ్బంది, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొమురం భీం వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 8 అక్టోబరు సూర్య మేజర్ న్యూస్**

ఆదివాసీల ఆరాధ్య దైవం, తెలంగాణ పోరాట వీరుడు కొమరం భీమ్ వర్ధంతి, జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లాలో కొమురం భీమ్ జన్మస్థలమైన పాతరౌట గ్రామంలో భీమ్ జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న వేడుక సంబంధిత ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జల్ జంగల్ జమీన్ నినాదంతో ఆదివాసీల సంక్షేమం కోసం అవిశ్రాంతంగా పోరాడి అసువులు బాసిన ఆదివాసి ఆరాధ్య దైవం కొమురం భీం వర్ధంతి, జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేలా కృషి చేయాలని అన్నారు.ఈనెల 17న వర్ధంతి, 22వ తేదీన జయంతి వేడుకలు నిర్వహించనున్నందున అధికారులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు సమన్వయంతో కృషిచేసి వేడుకలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. వేడుకల సందర్భంగా ఆయా శాఖల అధికారులకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని, వేడుకలకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడంతో పాటు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించాలని తెలిపారు. గత సెప్టెంబర్ లో కురిసిన భారీ వర్షాలకు పరుస నంబాల నుంచి పాతరౌట వెళ్లే రహదారి మధ్యన ఉన్న కల్వర్టు దెబ్బతిన్నందున మరమ్మతుల కోసం నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను గ్రామస్తులను అడిగి వివరాలు తెలుసుకొని సంబంధిత అధికారుల సమన్వయంతో త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈ.ఈ. ప్రభాకర్ రావు, డి.ఈ. కృష్ణ, ప్రత్యేక అధికారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు

## సమర్థవంతంగా నిర్వహించాలి

**... జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల,అక్టోబర్ 08, సూర్య మేజర్ న్యూస్ :**

2024-25 సంవత్సరానికి గాను ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాలు సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ తో కలిసి కొనుగోలు కేంద్రాల నిర్వహణపై కొనుగోలు కేంద్రాల కమిటీ సభ్యులు, ఎ.పి.ఎం., సి.సి.లు , బుక్ కీపర్ లకు లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం వరి ధాన్యం కొనుగోలు కొరకు ఏర్పాటు చేయనున్న కొనుగోలు కేంద్రాల నిర్వహణ సమర్థవంతంగా ఉండాలని అన్నారు. రైతులకు ఏ రకం ధాన్యం క్వింటాల్ కు 2 వేల 320 రూపాయలు, సాధారణ రకానికి 2 వేల 300 రూపాయల మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని, ధాన్యం కొనుగోలు సమయంలో తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో టార్పాలిన్లు, మాయిశ్చర్ మీటర్, ఎలక్ట్రానిక్ వేయింగ్ యంత్రం తప్పనిసరిగా ఉండాలని, రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా త్రాగు నీరు, నీడ, కుర్చీలు మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. రైతులు వారి పరిధిలోని వ్యవసాయ అధికారి / వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద నుండి ధ్రువీకరణ పత్రం తీసుకొని రావాలని, ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు నమోదు పుస్తకము, రిజిష్టర్ లను కచ్చితంగా నిర్వహించాలని, నిబంధనల మేరకు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన వెంటనే రైతులకు రశీదు జారీ చేయాలని, కొనుగోలు చేయు సమయంలోనే టాబ్ ఎంట్రీ చేయాలని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు నిబంధనలు తప్పక పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య
బుధవారం 09 అక్టోబర్ 2024

ఓటరు జాబితా రూపకల్పన

## సమర్థవంతంగా నిర్వహించాలి

**- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి**

మొదటి పేజీ తరువాయి...

ఈ నెల 16వ తేదీన మొదటి రిపబ్లికేషన్, 25వ తేదీన 2వ రిపబ్లికేషన్ చేయడం జరుగుతుందని, నవంబర్ 6వ తేదీన నమోదు చేసుకునేందుకు ఆఖరి తేదీగా నిర్ణయించడం జరిగిందని తెలిపారు. నవంబర్ 20వ తేదీన నమోదు అయిన దరఖాస్తులను పరిశీలించి ముసాయిదా జాబితా సిద్ధం చేసి 23న ప్రచురించడం జరుగుతుందని, 23 నుండి డిసెంబర్ 9వ తేదీ వరకు ముసాయిదా జాబితాపై ఫిర్యాదులు, అభ్యంతరాలు స్వీకరించడం జరుగుతుందని, డిసెంబర్ 25వ తేదీన ఫిర్యాదులు, అభ్యంతరాలను పరిష్కరించి సంబంధిత పత్రాలను పరిశీలించి 30వ తేదీన తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ నియోజకవర్గాలకు జరుగనున్న పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎం.ఎల్.సి. ఎన్నికలలో అర్హత గల ప్రతి ఒక్కరు తమ వివరాలు నమోదు చేసుకొని ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. వివరాల కొరకు, దరఖాస్తు చేసుకునేందుకు ఆన్‌లైన్‌లో / తహశిల్దార్ కార్యాలయంలో సంప్రదించవచ్చని తెలిపారు. అర్హత గల వారు పట్టభద్రుల ఎం.ఎల్.సి. కొరకు ఫారం-18, ఉపాధ్యాయుల ఎం.ఎల్.సి. కొరకు ఫారం-19 ద్వారా వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఉపాధ్యాయుల శిక్షకుడిగా నల్గొండ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె. శ్రీనివాస్, పట్టభద్రుల శిక్షకుడిగా హైదరాబాద్ జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి లను నియమించడం జరిగిందని తెలిపారు.

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అర్హులైన పట్టభద్రులు, ఉపాధ్యాయుల



నుండి ఓటరు నమోదు కొరకు దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని, కార్యాచరణ ప్రకారం దరఖాస్తులను పరిశీలించి జాబితా సిద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తులను అన్ని తహసిల్దార్, రాజస్వ మండల అధికారి కార్యాలయాలు, కలెక్టరేట్ లో స్వీకరించడం కొరకు ప్రత్యేక సేకరణ కౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి దరఖాస్తును పరిశీలించి జాబితాలో పేరు నమోదుకు చర్యలు తీసుకుంటున్నామని, ఓటరు నమోదు కొరకు దరఖాస్తుల స్వీకరణ పై విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి రాములు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ ఆర్థిక సామాజిక ముఖచిత్రం 2024 పుస్తకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ అక్టోబర్ 8, సూర్య మేజర్ న్యూస్**

కలెక్టరేట్లోని తన ఛాంబర్లో మంగళవారం సాయంత్రం జిల్లా



ముఖ్య ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ఆర్థిక సామాజిక ముఖచిత్రం 2024 పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జీవరత్నం, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు సత్వర న్యాయం

## అందించే దిశగా చర్యలు

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

మొదటి పేజీ తరువాయి....

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అట్రాసిటీ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా అధికారులు, కమిటీ సభ్యులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో 2016 నుండి 2024 వరకు 288 కేసులు నమోదు జరిగిందని, పోలీస్ స్టేషన్లలో అట్రాసిటీ కేసు సంబంధిత పిటిషన్లు త్వరగా తీసుకొని తగు చర్యలు చేపట్టాలని తెలిపారు. పి.డి. యాక్టు, చార్జి షీటు ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని, జైనూర్ మండల ఘటనలో డి ఎస్ పి తో కలిసి తదుపరి చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని ప్రతి మండలంలో ప్రతినెల పౌర హక్కుల దినోత్సవం తప్పనిసరిగా నిర్వహించాలని, మండల తహసిల్దార్, పోలీసు శాఖ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని, కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులకు దినోత్సవ నిర్వహణపై సమాచారం అందించాలని తెలిపారు. పెండింగ్ కేసులు త్వరగా పరిష్కరించి బాధితులకు ఆర్థిక సహాయం పంపిణీ చర్యలు వేగవంతం చేయాలని తెలిపారు. జిల్లాలో 2016 నుండి 2024 సెప్టెంబర్ 30వ తేదీ వరకు 28 కేసులు రిజిస్టర్ కాగా 36 తప్పుడు కేసులుగా నిర్ధారించగా 102 కేసులు పెండింగ్ లో ఉన్నాయని, 13 కేసులలో విచారణ జరుగుతుందని, త్వరగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కేసులలో 209 మంది ఎస్. సి., 206 మంది ఎస్. టి. బాధితులకు 2 కోట్ల 33 లక్షల 55 వేల రూపాయలు పరిహారం అందించడం జరిగిందని తెలిపారు. గ్రామాలలో యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా బెల్ట్



షాపుల నిర్వహణపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆబ్కారీ, మధ్య నిషేధ శాఖ అధికారులను ఆదేశించారు. గ్రామస్థాయిలో అందరికీ మంచి విలువలు, హక్కులు ఉండాలని, ప్రజా రక్షణలో అధికార యంత్రాంగం, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో ముందుకు వెళదామని అన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం మహిళా శక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక రుణ సదుపాయాన్ని కల్పించి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని జైనూర్, సిర్పూర్ తో పాటు వివిధ మండలాలలో మహిళలకు అవసరమైన శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి తర్ఫీదు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆసిఫాబాద్ శాసనసభ్యులు మాట్లాడుతూ జిల్లాలోని అట్రాసిటీ కేసులలో సమగ్ర విచారణ జరిపి బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని, కేసు రిజిస్టర్ సమయంలో రాజీ పడటం కాకుండా, దుర్వినియోగం జరగకుండా కేసు వివరాలను పరిశీలించి రిజిస్టర్ చేయాలని, దళారుల ప్రమేయం మధ్యవర్తిత్వం లేకుండా సరైన న్యాయం బాధితులకు అందేలా కృషి చేయాలని తెలిపారు. కేసు వివరాలపై ఆయా పోలీస్ స్టేషన్ ల నుండి కమిటీ సభ్యులకు సమాచారం అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి సంపత్ కుమార్, డి. వి. ఎ. హెచ్. ఓ. సురేష్ కుమార్, విజిలెన్స్ కమిటీ సభ్యులు రేగుంట కేశవరావు, గణేష్, అశోక్, గోపాల్ నాయక్, సిడాం అర్జున్, గంగుబాయి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను

## క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 8 అక్టోబరు సూర్య మేజర్ న్యూస్**

ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను రికార్డులు సరి చూసి క్షేత్రస్థాయిలో పరిశీలించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. మంగళవారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం మోతుగూడ గ్రామంలో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల సంబంధిత ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎల్.ఆర్.ఎస్. -2020 పథకంలో అనుమతి లేని లే-అవుట్ల క్రమబద్ధీకరణ కొరకు అందిన



దరఖాస్తులను రికార్డులు సరి చూసి క్షేత్రస్థాయిలో సదరు ప్లాట్ల భౌగోళిక స్థితిని పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నిషేధిత, ప్రభుత్వ భూములు, చెరువు శిఖం, వాగుల సంబంధిత భూముల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలని, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్ళినప్పుడు దరఖాస్తుదారుడికి సమాచారం అందించి దరఖాస్తు సంబంధిత డాక్యుమెంట్లను పరిశీలించాలని తెలిపారు. ఎల్.ఆర్.ఎస్. పథకంలో అందిన దరఖాస్తులకు సంబంధించిన భూముల సర్వే నంబర్ ప్రకారం రికార్డులు, మ్యాప్‌లు సరి చూసుకొని తదుపరి చర్యలు తీసుకోవాలని తెలిపారు. దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వేగవంతం చేసి త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి గౌడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, పంచాయతీ కార్యదర్శి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రధానమంత్రి యశస్వి పథకం కొరకు దరఖాస్తుల స్వీకరణ

**- జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సజీవన్**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 8 అక్టోబరు సూర్య మేజర్ న్యూస్**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి యశస్వి పథకం కింద ఉపకార వేతనాల కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సజీవన్ ఒక ప్రకటనలో తెలిపారు. 9, 10 తరగతుల విద్యార్థులకు 75 వేల రూపాయలు, ఇంటర్ విద్యార్థులకు 1 లక్ష 25 వేల రూపాయల చొప్పున ఉపకార వేతనం అందించడం జరుగుతుందని, 9 / 11 వ తరగతిలో ఉన్నత తరగతి పాఠశాలలో చదువుతున్న వారు కూడా అర్హులని తెలిపారు. అభ్యర్థులకు గ్రామీణ ప్రాంతాలలో కుటుంబ వార్షిక ఆదాయం 1 లక్ష 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల రూపాయలకు మించి ఉండరాదని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించే యశస్వి ప్రవేశ పరీక్ష-2023లో మెరిట్ ఆధారంగా ఎంపిక ప్రక్రియ ఉంటుందని, బి. సి., ఈ. బి. సి. విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇతర వివరాలకు ఈ నెల 31 వ తేదీలోగా ఆన్ లైన్ లో https://yet.nta.ac.in, http://socialjustice.gov.in/schemes/ లో, మీ -సేవ కేంద్రాలలో సంప్రదించవచ్చని తెలిపారు.

### ఘనంగా బతుకమ్మ వేడుకలు

**రామకృష్ణాపూర్, అక్టోబర్ 08, సూర్య మేజర్ న్యూస్**

క్యాతనపల్లి పురపాలక సంఘ కార్యాలయం మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కళ అధ్యక్షతన బతుకమ్మ కార్యక్రమం మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, ఆర్పీలు, వార్డ్ అధికారులు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## బెల్లంపల్లిలో నార్కోటిక్ డాగ్ తనిఖీలు

**బెల్లంపల్లి, అక్టోబర్ 8, సూర్య మేజర్ న్యూస్:**
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి మంచిర్యాల జోన్ బెల్లంపల్లి టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి నిర్మూలనే ప్రధాన లక్ష్యంతో ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు గంజాయి సేవించే వారి ఇండ్లలో నార్కోటిక్ డాగ్ తో తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బెల్లంపల్లి రూరల్ సి.ఐ. అఫ్జలుద్దీన్,



మాట్లాడుతూ చిన్న వయసులో చెడు వ్యసనాలకు గంజాయికి బానిసలుగా మారి భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారు. గంజాయికి అలవాటు పడి ఆర్థికంగా శారీరకంగా అనారోగ్యం పాలవుతున్నారని, కొంతమంది యువత మరియు విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని సులభంగా డబ్బులు సంపాదించాలని చెడు ఆలోచనతో పక్క రాష్ట్రాల నుండి గంజాయి తీసుకువచ్చి విక్రయాలకు పాల్పడుతున్నారని అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అలాగే గంజాయి సేవించే వారిపై చర్యలు తప్పావు అని ఎవరైనా గంజాయి విక్రయం చేస్తున్నట్లు సేవిస్తున్నట్లు సమాచారం ఉంటే తక్షణమే పోలీసు వారికి సమాచారం అందించాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతాము అని సీఐ అఫ్జలుద్దీన్ తెలిపారు. ఈ తనిఖీలో బెల్లంపల్లి 2 పట్టణ ఎస్సై మహేందర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఎన్నిక

**లోకేశ్వరం,అక్టోబర్ 08,సూర్య మేజర్ న్యూస్**



ఎ స్సీ రిజర్వేషన్ల వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి లోకేశ్వరం మండల నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు.కమిటీ గౌరవ అధ్యక్షులుగా దండే రమేష్,అధ్యక్షులుగా ఎం.ఆంజనేయులు,ఉపాధ్యక్షులుగా ఎం.రాజు,డి. శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శిగా జి. చంద్రశేఖర్,కార్యదర్శిగా బి.ఎర్రన్న,కోశాధికారిగా జి.గంగాధర్,గౌరవ సలహాదారులుగా హర్ష ముత్యం,మీడియా కన్వీనర్లుగా పి.మధుకర్,దేవల్ల రాజేందర్,సభ్యులుగా మగిడి గంగన్న,ఆర్.రణధీర్,బ్యాగరి లక్ష్మణ్ ఎన్నికయ్యారు.

## అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**గుడిహత్నూర్: అక్టోబర్ 8, మేజర్ సూర్య న్యూస్:**
మండల కేంద్రం లోని నిర్వహిస్తున్న దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం రాత్రి మహాచండీ దేవి రూపంలో దర్శనం ఇచ్చిన అమ్మ వారిని బోథ్ నియోజవర్గ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అలాగే మండల కేంద్రంలో ని శ్రీనగర్ కాలనీలోని శ్రీ నవయువ ఏర్పాటుచేసిన దుర్గామాత మండపం వద్ద కుంకుమార్చన లో పాల్గొని అమ్మవారిని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం తీర్థ ప్రసాదాలు అందుకున్నారు ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సంజీవ్ ముండే, మాజీ సర్పంచ్ సునీత జాదవ్ ,నాయకులు జాదవ్ రమేష్, మాధవ్ కేంద్రే, పవార్ రవీందర్, భీంరావ్, శ్రీనివాస్ గౌడ్, మాధవ్ తెలంగే, దోమకొండ సుధాకర్, ఎండి గౌస్, రావణ్ ముండే, తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి పార్టీ బలోపేతం చేసేందుకు కార్యకర్తలు

### - సైనికుల పనిచేయాలి

**గుడిహత్నూర్: అక్టోబర్ 8, మేజర్ సూర్య న్యూస్:**
మోడీ నాయకత్వాన్ని బలోపేతం చేసేందుకు బిజెపి పార్టీ కార్యకర్తలు సైనికుల పనిచేసి సభ్యత్వం నమోదు చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు పతంగె బ్రహ్మానంద్ అన్నారు మంగళవారం మండల కేంద్రంలో బీజేపీ సభ్యత్వం నమోదు కార్యక్రమం లో



భాగంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు పతంగె బ్రహ్మానంద్ పాల్గొని సభ్యత్వ నమోదు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తల కృషితోనే గతంలో 12 కోట్ల సభ్యత్వాలతో ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీగా అవతరించిన బీజేపీపార్టీ ఈసారి రెట్టింపు ఉత్సాహంతో 25 కోట్ల సభ్యత్వాలే లక్ష్యంగా నిర్దేశ్యాన్ని ఎంచుకుందని ఇట్టి లక్ష్యాన్ని సాధించేందుకు ప్రజలు పార్టీలో భాగ్యస్వాములు కావటానికి సిద్ధంగా ఉన్నారని బీజేపీ కార్యకర్తలు ప్రతీ ఒక్కరినీ బీజేపీకుటుంబంలో ఆహ్వానించాలని అన్నారు ఈ కార్యక్రమంలోబీజేపి మండల అధ్యక్షుడు కేంద్రే శివ, నాయకులు శైలేందర్, రాజేంద్రప్రసాద్, కేంద్రే చంద్రశేఖర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### పిఆర్ టియు రాష్ట్ర కమిటీలో

## జన్నారం మండలానికి చోటు

**జన్నారం, అక్టోబర్ 08, సూర్య మేజర్ న్యూస్ :**



పి ఆర్ టి యు రాష్ట్ర కార్యవర్గంలో జన్నారం మండలానికి చెందిన ఉపాధ్యాయులకు అవకాశం దక్కింది. రాష్ట్ర అధ్యక్షులు పింగళి శ్రీపాల్ రెడ్డి అధ్యక్షతన హైదరాబాదులో జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో 2024 - 2026 సంవత్సరానికి గాను రాష్ట్రస్థాయి ఎన్నికలు జరిగాయి. జిల్లా అధ్యక్షులు




తిరుమల రెడ్డి ఇన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శి రాసపల్లి రవి ఇలా సూచనల మేరకు జన్నారం మండలానికి ప్రాతినిధ్యం కల్పించడంతో మండల అధ్యక్షులు కట్ట రాజమౌళి పై కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. జన్నారం మండలం నుంచి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పిట్టల రాజారావు, గాజుల చంద్రశేఖర్, జాడి పోచయ్యలతో పాటు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కొట్టే రాజన్న, బానోత్ రవీందర్, మహమ్మద్ యాకూబ్, రాష్ట్ర కార్యదర్శులుగా విద్యాసాగర్, బైరి లక్ష్మినారాయణ, బొద్దుల స్వామిలను నియమించడం జరిగిందని మండల అధ్యక్ష కార్యదర్శులు కట్ట రాజమౌళి, నగరు సతీష్ లు మంగళవారం తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ వాళ్లు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు

### - బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడి రమేష్

**బెల్లంపల్లి, అక్టోబర్ 8, సూర్య మేజర్ న్యూస్:**
ఎస్సీ మోర్చా మంచిర్యాల జిల్లా అధ్యక్షులు కోడి రమేష్ మాట్లాడుతూ బెల్లంపల్లి నియోజకవర్గం ఆకనపల్లి శివారు



సర్వేనెంబర్ 3 పైన అసైన్డ్ భూమిలో కాంగ్రెస్ పార్టీ వాళ్లు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. హైడ్రా వాళ్లకు వర్తించదా వడ్డించేవాడు మనవాడు అయితే ఏమైనా చేసుకోవచ్చునా.. ఇల్లులు కడుతున్నారు సుమారుగా 40 లక్షల రూపాయల విలువ చేసే భూమిని అప్పనంగా కొట్టేద్దామని చూస్తున్నారు. అట్టి భూమిపై రెవెన్యూ డిపార్ట్మెంట్ వాళ్లు తక్షణమే స్పందించకపోతే, భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో ఆ భూమి దళితులకు చెందే అంతవరకు దశలవారిగ ఉద్యమాలు చేస్తామని జిల్లా కలెక్టర్, ఆర్డిఓ చెబుతున్నాం. దయచేసి ఆ భూమిని తక్షణమే స్వాధీనం పరుచుకోవాల్సిందిగా భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా డిమాండ్ చేస్తుంది మాట్లాడారు.

## సోయాబీన్ కొనుగోలు కేంద్రంలో ఆన్లైన్ సమస్య

### - తక్షణమే స్పందించిన జిల్లా స్థాయి వ్యవసాయ అధికారులు

**కుబీర్,అక్టోబర్ 08,సూర్య మేజర్ న్యూస్**
కుబీర్ గ్రామంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో రైతులు వారి యొక్క సర్వే నంబర్లు ఆన్లైన్లో లేకపోవడం చేత ఇబ్బందులకు గురికావడం జరిగింది.ఆన్లైన్లో ఉన్నటువంటి రైతుల సోయాబీన్ మాత్రమే కొనుగోలు చేస్తామని మార్కెట్ కమిటీ సెక్రటరీ



తెలియజేయడముతో రైతులు ఏమి చేయాలో పాలు పోక తలలు పట్టుకున్నారు.ఈ విషయం గమనించిన కుబీర్ సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ ఇన్చార్జి చైర్మన్ డాక్టర్ సాప పండరి మార్క్ఫెడ్ ఆఫీసర్ ప్రవీణ్ రెడ్డి,జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్ తో మాట్లాడగా స్పందించిన అధికారులు సాంకేతిక లోపం వలన ఇలా జరిగిందని వెంటనే నిర్మల్ జిల్లాకు సంబంధించిన 1 లక్ష 4 వేల ఎకరాల భూమిలో సోయపంటను పండించినట్లు అప్డేట్ చేసినట్లు సమాచారం ఇవ్వడం జరిగింది.మార్కెట్ కార్యాలయము నందు గమనించగా ముందు ఆన్లైన్లో కాని వారందరి యొక్క పేర్లు ఆన్లైన్ కావడంతో రైతులు సంతోషించారు. కానీ కుబీర్ మండలంలో చాలా గ్రామాలకు సంబంధించి ఎకరాలలో సోయపంటను పండించగా కేవలము గుంటలలో పండించినట్లుగా ఉండడంతో కుబీర్ మండల వ్యవసాయ అధికారులు తక్కువ భూమిని ఆన్లైన్లో చూపించడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.మిగతా పంటను ఎక్కడ అమ్ముకోవాలో తెలియని పరిస్థితిలో ఉన్నామని రైతులు వాపోయారు.కాబట్టి జిల్లా స్థాయి వ్యవసాయ అధికారులు ఇట్టి రైతుల విషయంలో తగు విధంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో రైతులు మట్టి శంకర్,సావుల మల్లేష్,పి. రమేష్,తమ్ములవారి శివుడు,ఆయిండ్ల లింగన్న,రైతులు పాల్గొన్నారు.
12వ వార్డు సుభాష్ నగర్ లో బిపి షుగర్ కంట్రోల్ క్యాంప్
ఖానాపూర్ రూరల్ అగ్టోబర్ 8 సూర్య మేజర్ న్యూస్

## 30 సంవత్సరాలు పై బడిన వారందరికీ టెస్ట్‌లు చేసి టాబ్లెట్ల పంపిణీ



**ఖానాపూర్,అక్టోబర్ 8, సూర్య మేజర్ న్యూస్:**
ఖానాపూర్ మున్సిపాలిటి పరిధిలోని సుభాష్ నగర్ కాలనిలో వైద్య ఆరోగ్య శాఖ వారు బిపి మరియు షుగర్ కంట్రోల్ కొరకు ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేసి 30 సంవత్సరాలు పై బడిన వారందరికీ బిపి షుగర్‌లు టెస్టు చేసి రోగులకు బిపి మరియు షుగర్ టాబ్లెట్లు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ షబ్బీర్ పాషా మైనార్టీ అధ్యక్షులు సలీం ఖాన్,వైద్య సిబ్బంది నారాయణ,రాజు,మీరా బాయి,పద్మ,ఏ ఎన్ఎం పుష్ప అంగన్వాడీ టీచర్‌లు సరోజ మమత,మెప్మా నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## మహా అన్నదాన కార్యక్రమం

**ఖానాపూర్ రూరల్ అక్టోబర్ 8 సూర్య మేజర్ న్యూస్**
ఖానాపూర్ పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ కాలనీ వద్ద ఈరోజు దుర్గాదేవి అమ్మవారి పూజ మరియు మహా అన్నదాన కార్యక్రమం పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మంత్రి రాజం సురేష్ అడ్వొకేట్ సభ్యులు మహాజన్ జితేందర్ డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యాంజలి అనేది స్వచ్ఛందంగా పని చేసే వారికోసం పెట్టిన పోర్టర్

### - నిరుద్యోగుల నుంచి లక్షలాది రూపాయలు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారిపై పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలి

**బెల్లంపల్లి, అక్టోబర్ 8, సూర్య మేజర్ న్యూస్:** విద్యాంజలి అనేది కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛందంగా విద్యాసంస్థల్లో, ఇతర సంస్థల్లో పని చేసే వారి కొరకు ఏర్పాటు చేసిన పోర్టల్ అని ఎంసిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ లు పేర్కొన్నారు. మంగళవారం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కొంతమంది విద్యాదాన్ పోర్టల్ ద్వారా ఉద్యోగ అవకాశాలు నిరుద్యోగులకు ఇస్తామని




చెప్పుకుంటూ లక్షలాది రూపాయలు నిరుద్యోగ యువకుల నుంచి అక్రమంగా వసూళ్లకు పాల్పడుతున్నారని వారు తెలిపారు. విద్యాంజలి అనే పోర్టర్ ను కేంద్ర ప్రభుత్వం ఆయా ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉచితంగా సేవలందించేవారి కోసం ఏర్పాటు చేసిందన్నారు. దీన్ని సొమ్ముగా చేసుకున్న కొందరు స్వచ్ఛంద సేవ సంస్థల ముసుగులో అవినీతి అక్రమాలకు పాల్పడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారన్నారు. జిల్లాలో కొందరు ఉద్యోగాలు పెట్టిస్తామని నెల నెలా రూ,, 12 నుంచి 18 వేయిల వరకు వేతనాలు ఇస్తామని నిరుద్యోగుల వద్ద కొందరు స్వచ్ఛంద సంస్థల పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నాడని వారు పేర్కొన్నారు. ఒకటి నుంచి రెండు లక్షల రూపాయలు అక్రమంగా వసూలు చేస్తున్నారన్నారు. కంప్యూటర్ ,ఆపరేటర్, హెల్త్ అసిస్టెంట్, నైట్ వాచ్ మెన్ ల కు ఉద్యోగాలిస్తామని కొందరు సంస్థల పేరున ప్రచారం చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా రామగుండం పోలీస్ కమిషనర్ మంచిర్యాల డిసిపి ,బెల్లంపల్లి ఏసీపీలు వెంటనే స్పందించి స్వచ్ఛంద సంస్థల పేరున నిరుద్యోగుల వద్ద డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్న వ్యక్తులను కట్టడి చేయాలని వారు డిమాండ్ చేశారు. నిరుద్యోగులు ఉద్యోగాలు పెట్టి ఇస్తామని ప్రచారం చేసే స్వచ్ఛంద సంస్థలను నమ్మవద్దని కోరారు ఈ సమావేశంలో ఎన్సిపిఐయు పార్టీ టౌన్ సెక్రటరీ ఆరేపల్లి రమేష్, పెట్టెం అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

### దేవినవరాత్రి ఉత్సవాల భాగంగా


## అమ్మవారికి కుంకుమార్చన

**గుడిహత్నూర్, అక్టోబర్ 8, మేజర్ సూర్య న్యూస్:** మండలంలోని తోషం గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయంలో మహిళలు దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కుంకుమార్చన



కార్యక్రమాన్ని నిర్వహించారు ముత్తయిదువులు దేవి ప్రతిమ ముందు కూర్చొని ప్రత్యేక పూజలు చేశారు వేద పండితుల కుంకుమార్చన మహత్యాన్ని వివరిస్తూమహిళల చేత పూజలు చేయించారు అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు.

### 55.55,555 కరెన్సీ నోట్లతో అమ్మవారికి అలంకరణ



**కాగజ్ నగర్ టౌన్,అక్టోబర్ 8, మేజర్ సూర్య న్యూస్:** కాగజ్నగర్ పట్టణంలోని ఇందిరా మార్కెట్లో గల వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో దేవి శరన్నవరాత్రుల సందర్భంగా మంగళవారం అమ్మవారు మహాలక్ష్మి అవతారంలో దర్శనమిచ్చారు. దీనిలో భాగంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి 55, 55,555 నోట్ల కరెన్సీతో ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారి దర్శనం కోసం పట్టణంలోని భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి దర్శనం చేసుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పూజారులు అందించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజలు మాట్లాడుతూ అమ్మవారికి నోట్ల కరెన్సీ తో చేసిన అలంకరణ ప్రత్యేక రూపంలో కనపరుస్తుందని అన్నారు. అమ్మవారికి అలంకరణ కార్యక్రమానికి ఆర్యవైశ్య సంఘం సభ్యులు, యువజన సంఘం సభ్యులు, బాలల సంఘం మరియు మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

### కనకదుర్గ మాత ఆలయాన్ని దర్శించిన బోథ్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ .ఆడే గజేందర్.

**బోథ్, అక్టోబర్ 8,సూర్య మేజర్ న్యూస్** దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ధనూర్ బీ గ్రామంలో కొలువుదీరిన కనకదుర్గ మాత ఆలయాన్ని బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ దర్శించి ప్రత్యేక పూజలు



జరిపారు.వేదమంత్రోత్సవములతో ఆలయ పూజారులు భవానీ మాత స్వాములు ప్రసాదాన్ని అందించారు.కనకదుర్గ ఆలయ కమిటీ సభ్యులు ముందుగా ధన్నూర్ బి బస్టాండ్ నుండి ఆలయం వరకు డబ్బు చప్పులతో నియోజకవర్గ ఇన్చార్జి కి ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధనూర్ బీ గ్రామంలో గ్రామ ప్రజలందరూ ఐక్యతగా దాదాపు 40 సంవత్సరాలు నుండి దుర్గామాతను నవరాత్రుల సందర్భంగా ప్రతిష్టిస్తున్నారని, అత్యంత నియమిష్టాలతో ఉత్సవాలు కొనసాగుతున్నరని ఇది అభినందనీయమని అన్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆలయ నిర్మాణానికి కృషి చేయాలని కోరగా ఇన్చార్జ్ మంత్రి నిధుల నుండి, దేవదాయ శాఖ నుండి అధిక నిధులు వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.తదనంతరం గ్రామ యువకులు, దుర్గామాత స్వాములు ఆడే గజేందర్ నుంచి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి, ఆదిలాబాద్ కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్మ వినయ్ రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రపోల్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాళ్ళ ఇంద్రారెడ్డి, జక్కా మల్లన్నా, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### బోథ్ సివిల్ జడ్జ్ బి హుస్సేన్ను శాలువతో సత్కరించిన స్వేచ్ఛ గృహి అవార్డు గ్రహీత ఆత్రం సుశీల.

**బోథ్, అక్టోబర్ 8,సూర్య మేజర్ న్యూస్** ఆదిలాబాద్ జిల్లా బోత్ మండలంలోని మారుమూల గ్రామమైన బాబేరా గ్రామానికి చెందిన గిరిజన గోండు తెగకు చెందిన ఆత్రం సుశీల. సోమవారం బోత్ సివిల్ జడ్జి బి హుస్సేన్ ను కోర్టు ప్రాంగణంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా బోత్ సివిల్ జడ్జ్ బి హుస్సేన్ మాట్లాడుతూ ఆత్రం సుశీల 2020 సంవత్సరంలో మొట్టమొదటిసారిగా ఆనాటి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళి సై సౌందర్య రాజన్ చేతుల మీదుగా స్వచ్ఛ గృహి తో పాటు ఇప్పటివరకు 19 అవార్డులను సుశీల కు రావడం ఆదివాసి మహిళలకు ఒక గొప్ప విజయం అని అన్నారు. ఒకవైపు ప్రభుత్వం మరోవైపు ఇతర స్వచ్ఛంద సంస్థలు ఆత్రం సుశీల చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి ఆమెకు పలుసార్లు అవార్డులను ప్రధానం చేయడం జరిగిందని అన్నారు. రాబోయే రోజులలో మారుమూల గ్రామాలలో నిస్సున్న నిరక్షరాష్యులైన గిరిజనులకు మద్యపాన నిషేధము, బాల్యవివాహాలు,గంజాయిని నిషేధం, చెడు అలవాట్లకు యువత బానిస కాకుండా గ్రామస్థాయిలో స్త్రీ పురుషులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తూ. వారికి అవగాహన కలి పిస్తూ సామాజిక సేవకురాలుగా ఆ బాధ్యత సుశీల మీద ఉందని అన్నారు. రాబోయే రోజులు ఆత్రం సుశీలకు సామాజిక సేవలో మరి ఇంకా ఉన్నత స్థాయి లో సేవ చేయడానికి భగవంతుడు ఆత్మస్థైర్యాన్ని ఆ శక్తిని ప్రసాదించాలని బోత్ సివిల్ కోర్టు జడ్జ్ బి హుస్సేన్ కోరారు. ఈ కార్యక్రమంలో కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### తలమడుగు దుర్గామాత దగ్గర 108 ప్రసాదాలు

**తలమడుగు అక్టోబర్ 8 సూర్య మేజర్ న్యూస్:** తొమ్మిది రోజులపాటు దేశవ్యాప్తంగా ఎంతో నిష్టతో భక్తి శ్రద్ధలతో దుర్గామాత నవరాత్రులలో నిమగ్నమైపోతారు ప్రజలంతా



అందులో భాగంగా తలమడుగు మండల కేంద్రంలో ట్రాక్టర్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాలుగా ఎంతో ఘనంగా భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా దుర్గమ్మ విగ్రహాన్ని ప్రతిష్ఠించి తొమ్మిది రోజులపాటు మండల కేంద్రాన్ని ఓ భక్తి ఆలయంగా మార్చేస్తూ ఉంటారు అందులో భాగంగా ఈ ఆదది కూడా అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించి భక్తిశ్రద్ధలతో నాలుగవ రోజు అమ్మలక్కలంతా కలిసి అమ్మవారికి ఇష్టమైన 108 ప్రసాదాలను చేసుకుని ఎంతో నిష్టతో తీసుకొని వచ్చి అమ్మవారికి సమర్పించారు. ప్రసాదాలతో అమ్మవారి క్షేత్రమంతా ప్రసాదాల హుండీల మారిపోయింది. తొమ్మిది రోజుల పాటు ఉదయం నుంచి సాయంత్రం వరకు పళ్ళు పలహారాలపై ఉంటున్న భక్తులందరికీ ఆ ప్రసాదాలు ఎంతో శక్తిని కల్పిస్తాయని భక్తులు నమ్ముతారు. మంగళవారం రోజు యజ్ఞ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వందలాది సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు స్థానికులే కాకుండా తలమడుగు మండల వ్యాప్తంగా దుర్గమ్మను దర్శించుకుని వారి మొక్కులను తీర్చుకుంటున్నారు.

### ఈనెల 9 తారీఖున తలమడుగులో ఆడబిడ్డల పండగ.

తలమడుగు మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహానికి ఆభరణాల అలంకరణ కార్యక్రమం మకర తోరణం కార్యక్రమం ఆలయ కమిటీ వారు చేపడుతున్నారు ఈ కార్యక్రమానికి గ్రామ పుట్టింటి బిడ్డలంతా ఆరోజు వారి స్వగ్రామానికి విచ్చేసి ఈ కార్యక్రమంలో పాలు పంచుకోవాలని ఆలయ కమిటీ వారు కోరుతున్నారు. ఆరోజు అన్నదానాన్ని ట్రాక్టర్ యూనియన్ అసోసియేషన్ దుర్గామాత అన్నదానాన్ని అక్కడే పెట్టడం విశేషం. అనంతరం తలమడుగు వెంకటేశ్వర స్వామి ఆలయం నుంచి గ్రామ దుర్గమ్మను దర్శించుకుని కొత్తూరు గ్రామంలో వెలసిన దుర్గమ్మను దర్శించుకోవడానికి చిన్న పెద్ద అని తేడా లేకుండా భక్తులందరూ వేలాది సంఖ్యలో పాదయాత్రతో సాంస్కృతిక నృత్యాలు చేస్తూ కొలు వేస్తూ భక్తిశ్రద్ధలతో అక్కడికి చేరుకొని వారి మొక్కులను తీర్చుకుంటారు.



### కళ్యాణ లక్ష్మి చెక్కులు
## పంపిణీ చేసిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్

**బోథ్, అక్టోబర్ 8,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో



నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందిన 43 మంది లబ్ధిదారులకు రూ. 12,57,000/- విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను,బోథ్ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 98 మంది లబ్ధిదారులకు రూ. 1,00,116/- చొప్పున మొత్తం రూ. 98,11,368/- విలువ గల కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతు పేద మధ్య తరగతి ప్రజలు ఎలాంటి సమస్యతోనైనా అనారోగ్యంతో ప్రవేటు ఆసుపత్రిలో చేరి చికిత్స చేసుకున్న బిల్లులను తమ దగ్గరికి తీసుకొని వస్తే ప్రభుత్వం నుంచి సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం అందిస్తానని అన్నారు. తెలంగాణలోని పేదింటి ఆడ బిడ్డలకు మేన మామల కేసీఆర్ దాదాపు 14 లక్షల పెండ్లిలు చేసి దేశంలోనే చరిత్ర సృష్టించారని అన్నారు. దేశానికి ఎన్నో పథకాలను పరిచయం చేసి తెలంగాణలోని ప్రతీ ఇంట్లో పెద్ద కొడుకుల ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు హామీలతో అధికార దాహంతో అడ్డగోలు హామీలు ఇచ్చి ఇప్పుడు ఏ ఒక్క హామీని కూడా పూర్తిగా నెరవేర్చట్లేదని మండిపడ్డారు.

### 10 లక్షలతో ప్రహరీ గోడ నిర్మాణానికి భూమిపూజ

బోథ్ మండలంలోని బాబేరతాండ గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా రూ. 10 లక్షలతో ప్రహరీ గోడ



నిర్మాణానికి ఎమ్మెల్యే అనిల్ జాధవ్ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ముందుగా జగదాంబ దేవి, సంత్ సేవాలాల్ మహరాజ్, భజరంగ్ బలి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కంటేగాం గ్రామంలో అన్ని రకాల అభివృద్ధి చేస్తానని ఇదే గ్రామంలో ఆలయ నిర్మాణానికి గతంలో కేసీఆర్ ప్రభుత్వం రూ. 50 లక్షలు మంజూరు చేసిందని అన్నారు. రాబోయే రోజుల్లో రోడ్లన్నీ నిర్మిస్తానని గ్రామానికి గతంలో చిన్న రోడ్డు ఉండేదని కేసీఆర్ ప్రభుత్వం గ్రామానికి డబుల్ రోడ్డు వేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### దుర్గాదేవికి ప్రత్యేక పూజలు

బోథ్ మండల పర్యటనలో భాగంగా బోథ్ మండలములో గల దుర్గాదేవి మండపాన్ని ఎమ్మెల్యే అనిల్ జాధవ్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మండపానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి మండప సభ్యులు ఘనంగా సన్మానించారు.



### ఈ నెల 10న ఫ్యామిలీ డే
## బతుకమ్మ ఆటపాట వేడుకలు

**శ్రీరాంపూర్, అక్టోబర్ 8, సూర్య మేజర్ న్యూస్:**

దసరా ఉత్సవాలను పురస్కరించుకొని ఈనెల 10న కృష్ణ కాలనీలోని శాంతి స్టేడియంలో, ఫ్యామిలీ డే బతుకమ్మ ఆటపాట ఉత్సవాలను ఘనంగా నిర్వహించబడునని, శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి యాజమాన్యం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. శ్రీరాంపూర్ ఏరియాలోని కార్మిక కుటుంబాలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని కోరింది. ఈ కార్యక్రమాలలో గెలుపొందిన వారికి ఉత్తమ బహుమతులు అందజేయబడునని యాజమాన్యం పేర్కొంది.

## యదేచ్ఛంగా అక్రమ మొరం తవ్వకాలు

**ఇచ్చోడ అక్టోబర్ 08 సూర్య మేజర్ న్యూస్,**

మండల కేంద్రంలోని సిరి చల్మా గ్రామంలో యథేచ్ఛంగా సాగుతున్న అక్రమ మొరం తవ్వకాలు ఎలాంటి అనుమతులు



లేకుండా అటవీ శాఖ మరియు రెవెన్యూ శాఖ వారి అనుమతులకు విరుద్ధంగా తవ్వకాలు చేపడుతున్న అక్రమ మొరం మాఫియా సిరి చల్మా గ్రామంలో రోజు రోజుకికనుమరుగైపోతున్న గుట్టలు, స్థానిక ప్రజల వివరాల ప్రకారం సిరి చల్మా గ్రామంలో మంగళవారం ఉదయం నుంచి అక్రమ మొరం త్రవ్వకాలు చేపడుతున్నారని స్థానిక ప్రజలు ఆ గుర్తించారు ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా మరం త్రవ్వకాలు చేపడుతున్నారని స్థానిక ప్రజలు పేర్కొన్నారు వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి అక్రమ మొరం త్రవ్వకాలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## నేడు ముధోల్ కు ఎంపీ, ఎమ్మెల్యే రాక

**ముధోల్,అక్టోబర్08: సూర్య మేజర్ న్యూస్**

నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ కు ఎంపీ గోడం నాగేష్, ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ లు బుధవారం రానున్నట్లు ముధోల్ మండల బీజేపీ అధ్యక్షుడు కోరిపోతన్న మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముధోల్ నుండి పంచగుడి వరకు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేయనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే బీజేపీ పార్టీ విస్తృత స్థాయి సమావేశంకు వారు హాజరు అవుతున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని మాజీ సర్పంచ్లు, ఎంపిటిసి లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సకాలంలో హాజరు కావాలని కోరారు.



## భారీ వర్షానికి ఇళ్లల్లోకి చేరిన నీరు

**బజార్ హత్నూర్, అక్టోబర్ 08,సూర్య మేజర్ న్యూస్**

మండలంలో మంగళ వారం సాయంత్రం తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు దేగామ గ్రామం లోని లోతట్టు ప్రాంతాల ఇళ్లల్లోకి వరద నీరు చేరడంతో ప్రజలు బయపడుతున్నారు.ముంపు గ్రామమైన పాత దేగామ గ్రామస్తులు గత పార్ల మెంటు ఎన్నికల ను బహిష్కరించడం జరిగింది. విషమం తెలుసుకున్న మంత్రి సీతక్క బాధితులతో చరవాణిలో మాట్లాడటం జరిగింది.వెంటనే హైదరాబాద్ ఆఫీసుకు పిలిపించుకొని అక్కడి నుండి జిల్లా కలెక్టరుతో మాట్లాడి బాధితులకు న్యాయం చేయాలని చెప్పడం జరిగింది.అలాగే ఎంఎల్ఏ అనిల్ జాదవ్ కూడా పిప్రికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వచ్చినపుడు కూడా గుర్తు చేశారు.మరియు అసెంబ్లీలో కూడా దేగామ గ్రామం గురించి మాట్లాడటం జరిగింది.అయిన కూడా ఏ ఒక్క అధికారి వచ్చి మా గ్రామాన్ని సందర్శించిన రోజు లేదు అంటూ బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటి కైన అధికారులు స్పందిస్తే బాగుండు అని బాధితులు వేచి చూస్తున్నారు.

### తిర్యానిలో
## జాతీయ వన్యప్రాణి వారోత్సవాలు

**తిర్యాని 7 సూర్య మేజర్ న్యూస్**

తిర్యాని మండలంలో జాతీయ వన్యప్రాణి వారోత్సవాలను



తిర్యాని అడవి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వన్యప్రాణులను కాపాడి అడవిని రక్షించాలంటూ నినాదం చేస్తూ మండల కేంద్రంలో ద్విచక్ర వాహనాలపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అడవి శాఖ అధికారులు మాట్లాడుతూ అధికారుల ఆదేశాల మేరకు సెప్టెంబర్ 2 తారీకు నుండి 8 తారీకు వరకు వన్యప్రాణి వారోత్సవాలను తిర్యానీ అడవి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అడవులు సురక్షితంగా ఉండాలంటే వన్యప్రాణులను రక్షించాల్సిన అవసరం ఎంత ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తిర్యానీ అడవి శాఖ అధికారి శ్రీనివాస్, గిన్నె దారి అడవి శాఖ అధికారి వెంకన్న, ఎఫ్ ఎస్ ఓ ఆత్రం రవీందర్, భీమ్లా నాయక్ బీట్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్య సిబ్బంది

**కడెం,అక్టోబర్ 08, సూర్య మేజర్ న్యూస్ :**



నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలోని అంగడి బజార్లో కడెం ప్రభుత్వాసుపత్రి వైద్యులు డాక్టర్ శివకుమార్ ఆధ్వర్యంలో ప్రజలకు మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రోగులకు బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు నర్సయ్య, కొమురయ్య ,ఏఎన్ఎం సృజన, ఆశాలు లావణ్య, వరలక్ష్మి, భాగ్య ,పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాదేవి మండపాల వద్ద
## భక్తి శ్రద్ధలతో కుంకుమార్చన పూజలు

**కడెం,అక్టోబర్ 08, సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండలంలోని ఆయా గ్రామాల్లో దుర్గా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమ వారం ఘనంగా కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని మాసాయిపేట్, లింగాపూర్, కడెం , బెల్లాల్ గ్రామాల్లో దుర్గా దేవి మండపాల వద్ద కమిటీల ఆధ్వర్యంలో కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. మహిళలు భారీగా తరలి వచ్చి,భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



## 13వ వార్డులో సొంత ఖర్చులతో బతుకమ్మ కానుక.

### - కౌన్సిలర్ బండి ప్రభాకర్ ను అభినందించిన బస్తీజనం

**బెల్లంపల్లి టౌన్, అక్టోబర్ 8 సూర్య మేజర్ న్యూస్,**

బెల్లంపల్లి 13వ వార్డులో ఓబీసీ స్టేట్ వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ సొంత ఖర్చు లతో వార్డు మహిళలకు చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సొంత ఖర్చులతో బతుకమ్మ కానుకలు పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని, బస్తి ప్రజలు సంతోషంగా ఉంటే తన కుటుంబం సంతోషంగా ఉన్నంత ఆనందంగా ఉందని ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా, నేను దగ్గరుండి వారి సమస్యలను పరిష్కరిస్తానని వారు తెలిపారు. అదేవిధంగా,ఎమ్మెల్యే వినోద్ బెల్లంపల్లికి ఎనలేని సేవలు



చేస్తున్నారని రాబోయే కాలంలో గంగా వాటర్ బెల్లంపల్లికి రావడానికి సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. బెల్లంపల్లిని అన్నిరంగాల్లో ముందుంచాలనే ప్రయ త్నం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ నాయకులు బస్తి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సూర్య కథనానికి స్పందించిన అధికారులు

**భైంసా రూరల్,అక్టోబర్ 08,సూర్య మేజర్ న్యూస్**




ఈనెల 5వ తేదీన నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమైన "గోదాంకు వెళ్లే వాహనాల ద్వారా ప్రజలకు తప్పని తిప్పలు అనే శీర్షికకు"స్పందించిన అధికారులు కొత్త మాటేగాం గ్రామంలో మొరం రోడ్డు వేసి గుంతలను పూడ్చడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు మామూళ్ల


సూర్య
05 Oct 2024 - Page 2
గోదాంకు వెళ్లే వాహనాల ద్వారా
ప్రజలకు తప్పని తిప్పలు

మహేష్ మాట్లాడుతూ గ్రామంలో కొన్ని నంవత్సరాలుగా గోదాంకు వెళ్లే వాహనాలతో గుంతల మయంగా ఉన్న రోడ్ల ద్వారా తాము పడుతున్న అవస్థలను సూర్య పేపర్ కథనాన్ని ప్రచురితం చేసి అధికారుల్లో చలనం కలిగించి కొత్త మొరం ఏర్పాటు చేయడంలో క్రియాశీలకంగా వ్యవహరించిందని అన్నారు. అదేవిధంగా స్పందించి రోడ్డుకు మరమ్మత్తులు నిర్వహించిన అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కిషన్,పోతన్న,లక్ష్మణ్,తదితరులు ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో దేవీ నవరాత్రి ఉత్సవాలు

**భైంసా రూరల్,అక్టోబర్ 08,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం హంపోలి(కె)గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాలను గ్రామస్తులు ఘనంగా నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా గ్రామ మహిళలు,పెద్దలు,యువకులు అమ్మవారి దీక్షను తీసుకొని అకుంఠిత దీక్షతో ప్రతిరోజు దుర్గామాతను కొలుస్తున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి మండపం ముందు గ్రామస్తులు దీపాలతో ఏర్పాటుచేసిన స్వస్తిక్,శివలింగం రూపాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏటా కూడా అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.

### వరి ధాన్యం కొనుగోళ్లకు

# పకడ్బందీ ఏర్పాట్లు

### - వానకాలం సీజన్ నుండే సన్న రకానికి రూ.500 బోనస్ - కొనుగోలు కేంద్రాలలో రైతులకు అన్ని వసతులు కల్పించాలి - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

**నిర్మల్ అక్టోబర్ 8, సూర్య మేజర్ న్యూస్**

వరి ధాన్యం కొనుగోళ్లకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.



మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోళ్లు, కేంద్రాల ఏర్పాట్లకు చేపట్టవలసిన చర్యలు, కేంద్రాల నిర్వహణ తదితర అంశాలపై నిర్వహించిన సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ (రెవెన్యూ)తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ధాన్యం కొనుగోళ్లకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. త్వరలోనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, కేంద్రాలలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన ఏర్పాట్లను కల్పించాలన్నారు. ఈ వానాకాలం నుంచే ప్రభుత్వం సన్న రకం వరి ధాన్యంకు 500 రూపాయల బోనస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు ప్రభుత్వ బోనస్ పై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. సన్న, దొడ్డు రకాలకు ధాన్యం కేంద్రాలను వేరువేరుగా ఏర్పాటు చేయాలనీ, సన్న రకపు ధాన్యపు బస్తాలపై కొనుగోలు కేంద్రానికి సంబంధించి వివరాలను ముద్రించాలని సూచించారు. మిల్లింగ్ లో ఇబ్బందులు తలెత్తకుండా సన్న, దొడ్డు రకం ధాన్యపు బస్తాలను వేరువేరు మిల్లులకు తరలించాలని ఆదేశించారు. కేంద్రాలలో ధాన్యం మద్దతు ధర, నిర్వాహకుల సమాచారం, తదితర అంశాల పూర్తి వివరాలు రైతులకు తెలిసేలా ఫ్లెక్సీ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు సరిపడినన్ని టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. తాగునీరు, టెంట్, రాత్రి వేళల్లో విద్యుత్ లైటింగ్ సదుపాయాలు కల్పించాలన్నారు. నిర్వాహకులు కేంద్రాల వద్ద అవసరమైన హమాలీలు, సిబ్బందిని నియమించుకోవాలని ఆదేశించారు. ప్యాడి క్లీనింగ్ యంత్రాల ద్వారా ధాన్యం శుభ్రపరిచే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని, ప్రతి కేంద్రంలో తూకపు, తేమ, ప్యాడి క్లీనింగ్ యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. తూకపు యంత్రాలకు స్టాంపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కొనుగోళ్లకు సంబంధించి రోజు వారి వివరాలను సంబంధిత రిజిస్టర్ లలో నమోదు చేయాలని సూచించారు. ధాన్యాన్ని కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేవిధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం అక్రమ రవాణా జరగకుండా అంతర్రాష్ట్ర సరిహద్దుల వద్ద చెక్ పోస్టులను ఏర్పాటు చేయడంతో పాటు, మొబైల్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మిల్లర్లు మిల్లింగ్ ప్రక్రియలో అలసత్వం వహించకుండా త్వరితగతిన మిల్లింగ్ ను పూర్తి చేయాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో డిఎస్ఓ కిరణ్ కుమార్, డిఎం వేణుగోపాల్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, డిఆర్డిఓ విజయలక్ష్మి, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, అధికారులు, మిల్లర్లు, లారీ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## కారు ఢీకొని యువతి మృతి

**సోన్, అక్టోబర్ 8 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని గంజాల్ ప్రక్కన గల జాతీయ రహదారిపై మంగళవారం కారు ఢీకొని యువతి మృతి చెందినట్టు ఏఎస్ఐ భూమేశ్వర్ తెలిపారు. ఏఎస్ఐ భూమేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం మృతురాలు పుట్ట హనుమవ్వ, భర్త సంజీవ్ వయసు 48 సంవత్సరాలు, అనే యువతి వెల్లటూర్ గ్రామానికి చెందినదని, ఆమె ప్రస్తుతం తన చెల్లి తో పాటు గంజాల్ గ్రామంలో గేదెలను మేపుతూ జీవిస్తుందని, ప్రతిరోజు లాగే మంగళవారం కూడా ఉదయం గేదెలను మేపడానికి గంజాల్ గ్రామ ప్రక్కన గల జాతీయ రహదారికి కొద్ది దూరంలో మృతురాలు గేదెలను మేపుతూ ఉండగా ఆర్మూర్ వైపు నుంచి నిర్మల్ వైపు వెళుతున్న కారు ఎం.హెచ్ 29 ఆర్ 3482 నెంబర్ గల కారు డ్రైవర్ కారును అతివేగంగా అజాగ్రత్తగా నడపడం వల్ల రోడ్డు ప్రక్కన గల మృతురాలి ఢీ కొట్టడం వల్ల ఆమె నడుముకు, ఎడమ చేయికి, ఎడమ కాలుకి బలమైన గాయాలు కాగా, ఆమెను నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించినట్లు ఏఎస్ఐ భీమేశ్వర్ తెలిపారు. మృతురాలికి ఒక కూతురు ఉన్నట్లు తెలిపారు. కూతురు ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ భూమేశ్వర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

## ఖానాపూర్ నూతన ఎస్ ఐ రాహుల్ గైక్వాడ్‌ను సన్మానించిన్న కాగ్రెస్ నాయకులు




**ఖానాపూర్ రూరల్ అక్టోబర్ 8సూర్య మేజర్ న్యూస్**

ఇటీవల ఖానాపూర్ పోలీస్ స్టేషన్‌కి నూతనంగా విధులు నిర్వహించడానికి బదిలీపై వచ్చిన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్ ఐ రాహుల్ గైక్ వాడ్‌ను కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించరు. ఈ సందర్భంగా ఖానాపూర్ టౌన్ అధ్యక్షులు షౌకత్ పాషా , కాంగ్రెస్ సీనియర్ నాయకులు జహీర్ అహ్మద్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు వారితో పాటు ప్రజలు కూడా స్వచ్ఛందంగా సహకరించాలని కోరారు . అదేవిధంగా ప్రజలకు న్యాయం కోసం జరిగే శాంతియుత పోరాటాలలో పోలీసు అధికారులు సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. పరస్పర సహకారంతోనే మెరుగైన సమాజం ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ ఇద్దరిస్ షేక్ ముషీర్ షేక్ జియా, ఎండి అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## భాజపా ప్రాథమిక సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి

### - సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు

**కౌటాల, సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలో మంగళవారం భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ప్రాథమిక సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. పార్టీ నిర్మాణంలో క్రియాశీలక పాత్ర పోషించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా కార్యదర్శి బండి రాజేందర్ గౌడ్, మండల అధ్యక్షులు వాను పటేల్, సభ్యత్వ నమోదు కార్యక్రమ ఇన్చార్జి ఎల్ములే మల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి మిథున్ కవిరాజ్, సత్తయ్య, భీమన్న, బందురావు, తిరుపతి గౌడ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# దుర్గామాత ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం

**మందమర్రి టౌన్, అక్టోబర్ 8, సూర్య మేజర్ న్యూస్.**
దుర్గామాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మందమర్రి పాత బస్టాండ్ విద్యానగర్ లో ప్రతిష్టించిన దుర్గామాత మండపంలో మంగళవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు పాల్గొని మండపంలో కొలువైన దుర్గామాతను దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుర్గామాత ఆలయ కమిటీ సభ్యులు కొట్టే కొమురయ్య, నస్పూర్ వెంకటేష్, చెన్నూరు శ్రీనివాస్, ఆగుళ్ల తిరుమలేష్, మల్యాల శ్రీనివాస్, కొండ ఉపేందర్, గూడ రామన్న, నాయిని శ్రీనివాస్ లు మున్సిపల్ కమిషనర్ ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ పట్టణంలో దుర్గాదేవి శరన్నవరాత్రులు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయని, దుర్గామాత రోజుకో అవతారంలో దర్శనం ఇస్తుండడంతో అందుకు అనుగుణంగా తొమ్మిది రోజులపాటు ప్రతిరోజు వివిధ రూపాల్లో అమ్మవారిని అలంకరిస్తూ తమ భక్తిని చాటుకుంటున్నారని, అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని అన్నారు. అన్నదానం చేస్తే మహా పుణ్యమని ముక్కోటి దేవతలకు ఒకేసారి పూజ చేసిన పుణ్యం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ డేటా ప్రాసెసింగ్ అధికారి బొల్లు శ్యాం సుందర్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





### సింగరేణి ఆధ్వర్యంలో
# బతుకమ్మ ఫ్యామిలీ డే ఆట పాట వేడుకలు

**మందమర్రి టౌన్, అక్టోబర్ 8, సూర్య మేజర్ న్యూస్.**
బతుకమ్మ ఫ్యామిలీ డే ఆట పాట వేడుకలను మంగళవారం




సింగరేణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మందమర్రి ఏరియాలోని సిఈఆర్ క్లబ్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్, మందమర్రి ఏరియా సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు స్వరూపరాణి దేవేందర్ లు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి



కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి కార్మికులకు, అధికారులకు, సింగరేణి కార్మిక సంఘం నాయకులకు, మహిళలకు పిల్లలకు, ప్రజలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. సి అండ్ ఎండి బలరాం ఆదేశాల మేరకు సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సద్దుల బతుకమ్మ వేడుకల్లో అందరు కుటుంబ సభ్యులు ఒక్క దగ్గర చేరి ఆహ్లాదంగా గడపాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా ఈ వేడుకలలో భాగంగా బతుకమ్మ ఆట, పాట, డ్యాన్సుల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఏఐటియుసి మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, డివై పిఎం ఎండి ఆసిఫ్ అన్ని గనుల ప్రాజెక్ట్ అధికారులు, మేనేజర్లు, సంక్షేమ అధికారులు, మహిళలు, సేవ సభ్యులు, లేడీస్ క్లబ్ సభ్యులు, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఎ జోన్ సివిక్ కార్యాలయంలో
# ముందస్తు బతుకమ్మ సంబరాలు

**రామకృష్ణాపూర్, అక్టోబర్ 08, సూర్య మేజర్ న్యూస్**
బతుకమ్మ సంబరాలలో భాగంగా మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ ఎ జోన్ సివిక్ మహిళా కాంట్రాక్ట్ కార్మికులు



మంగళవారం తమ కార్యాలయము నందు తమ ఆటపాటలతో ముందస్తు బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు, ఈ కార్యక్రమంలో మహిళ కాంట్రాక్ట్ కార్మికులు పి.స్వరూప,ఎస్.స్వరూప, జి.రాజేశ్వరి, ఏ.లక్ష్మి, ఏ.రూప,కే.విజయ,ఎం.లక్ష్మి,ఎస్.పద్మ ఎం.శారద, జే.శైలజ,కె.స్వరూప,కె.అన్నమ్మ,డి.అనిత తదితరులు పాల్గొన్నారు.

# పెంబి లో అబ్కారీ శాఖ దాడులు

### -భారీగా నల్ల బెల్లం పటిక స్వాధీనం
### -ఇద్దరి పై కేసు నమోదు

**పెంబి, అక్టోబర్ 8,సూర్య మేజర్ న్యూస్:**
పెంబి మండల కేంద్రంలో మంగళవారం అబ్కారీ అధికారులు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. మండల కేంద్రంలోని గుగ్లావత్ రాజేందర్ కు చెందిన ఇంటిలో గుడుంబా తయారికి వినియోగించే నిల్వ ఉంచిన 8 క్వింటాల్ల పటిక, 8 టన్నుల నల్ల బెల్లంను స్వాధీనం చేసుకొన్నట్లు అబ్కారీ సూపరింటెండ్ రజాక్ తెలిపారు. గుడుంబా తయారికి వాడే నల్ల బెల్లం, పటిక ను నిల్వ ఉంచి వ్యాపారం చేస్తున్న గుగ్లావత్ రాజేందర్, అతని భార్య మీద అబ్కారి చట్టం ప్రకారం కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఈ దాడులలో అబ్కారి సీఐ లు లక్ష్మణ్ రావు, గంగారెడ్డి, ఎస్సై లు గజేందర్, వసంత్ రావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.



# రైలు ఢీకొని వృద్ధుడి మృతి

**మందమర్రి టౌన్, అక్టోబర్ 8, సూర్య మేజర్ న్యూస్.**
స్థానిక రామన్ కాలని సమీపంలో మంగళవారం రైల్వే ట్రాక్ దాటుతుండగా ప్రమాదవశాత్తు గుర్తు తెలియని రైలు ఢీకొనడంతో సింగరేణి పదవి విరమణ కార్మికుడు కంబాల శంకర్(49) అక్కడికక్కడే మృతి చెందాడు. రైల్వే ఎస్సై మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం మందమర్రి పట్టణంలోని గాంధీ నగర్ లో నివాసం ఉంటున్న సింగరేణి రిటైర్డ్ కార్మికుడు కంబాల శంకర్ మంగళవారం ఉదయం బహిర్భూమికి వెళ్ళగా రామన్ కాలని సమీపంలోని రైల్వే ట్రాక్ దాటుతుండగా ప్రమాదవశాత్తు గుర్తు తెలియని రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. పంచనామా నిమిత్తం మృత దేహాన్ని మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని, మృతునికి భార్య, కుమారుడు ఉన్నారని తెలిపారు. ఈ మేరకు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి రైల్వే ఎస్సై మహేందర్ పర్యవేక్షణలో జిఆర్పి హెడ్ కానిస్టేబుల్ ఈ రాజేశ్వర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## జీవితంపై విరక్తితో యువకుడు ఆత్మహత్య

**మందమర్రి టౌన్, అక్టోబర్ 8, సూర్య మేజర్ న్యూస్.**
కుటుంబ ఆర్థిక పరిస్థితులతో విసుగు చెందిన యువకుడు మామిడాల తిరుపతి (32) జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మందమర్రి పట్టణంలోని యాపల్ నివాసముంటున్న మామిడాల తిరుపతి ఇంట్లో ఎవరూ లేని సమయంలో సోమవారం రాత్రి చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్సై రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం మృతునికి గత ఏడు సంవత్సరాల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో కుడి కాలు విరిగినదంతో పని చేసిన సమయంలో తరచూగా కాలు వాపు రావడంతో మద్యానికి బానిసయ్యాడని, దీనికి తోడు రెండు సంవత్సరాల క్రితం తన తండ్రి మరణించడంతో తీవ్రంగా కుంగిపోయాడని, ఒకవైపు పనిలేకపోవడం, మరో వైపు వివాహం కాకపోవడంతో జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటి దూలానికి చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని, మృతుని తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నమని పట్టణ ఎస్సై రాజశేఖర్ తెలిపారు.



# నిర్మల్ జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం, నిర్మల్, బైంసా ఎక్సైజ్ అధికారులు సంయుక్తంగా దాడులు

**నిర్మల్ ప్రతినిధి అక్టోబర్ 8, సూర్య మేజర్ న్యూస్**
అక్రమంగా నల్లబెల్లాన్ని దాచి ఉంచారన్న విశ్వసనీయ సమాచారం మేరకు ఆదిలాబాద్ ఇన్ఫోర్స్మెంట్ బృందం, నిర్మల్ జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం, నిర్మల్, బైంసా ఎక్సైజ్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించగా,నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్ మండలం పెంబి గ్రామంలో గగులోత్ రాజేంద్ర రాజేంద్రప్రసాద్ ఇంట్లో నాటు సారాకు వినియోగించే నిషేధిత 8600 కిలోల నల్ల బెల్లం, 780 కిలోల పటిక, 200 లీటర్ల బెల్లపు పానకం, ఆరు లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ జిల్లా అధికారి రజాక్ తెలిపారు. స్వాధీనం చేసుకున్న నల్ల బెల్లం, పటిక, నాటు సారా విలువ 5 లక్షల వరకు ఉంటుందని తెలిపారు.





సూర్య



## అర్హులైన ప్రతి ఒక్కరూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటు హక్కును నమోదు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలి

### - రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి

**నిర్మల్ అక్టోబర్ 8, సూర్య మేజర్ న్యూస్**

అర్హులైన ప్రతి ఒక్కరూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటు హక్కును నమోదు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రధాన




ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం హైదరాబాదు నుండి ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న జిల్లాల కలెక్టర్లు, అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఈఓ మాట్లాడుతూ, ఎమ్మెల్సీ ఎన్నికలు జరగబోవు ఉమ్మడి మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్ జిల్లాల అర్హులైన అభ్యర్థులు అందరూ ఓటు హక్కు కోసం నమోదు చేసుకునే విధంగా విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల ఓటు హక్కు నమోదు కొరకు నవంబర్ 6 చివరి తేదీ అని తెలిపారు. గతంలో ఓటు హక్కు నమోదు చేసుకొని, ఓటు వేసిన వారు కూడా తమ ఓటు హక్కును మరలా నమోదు చేసుకోవాలని తెలిపారు. తమ ఓటు హక్కుని నమోదు చేసుకోవడానికి పాస్ ఫోటో, ఆధార్ కార్డు, ఓటరు కార్డు, నివాస ధ్రువీకరణ పత్రము, డిగ్రీ మెమో ల జిరాక్స్ లతో ఫామ్ 19 ను నింపడం ద్వారా, ఆన్లైన్లో అయితే పోర్టల్ లో స్కాన్ కాపీలు జత చేయడం ద్వారా ఓటు హక్కు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు కోసం అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. పెద్ద ఎత్తున అర్హులైన పట్టభద్రులు ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీఓ రత్నాకళ్యాణి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత నవరాత్రి వార్షికోత్సవాలలో భాగంగా కుంకుమ పూజ

**రెబ్బెన,08అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలోని రెబ్బెన మండల నంబాల గ్రామంలో దుర్గామాత నవరాత్రి వార్షికోత్సవాలలో భాగంగా మంగళవారం జై దుర్గాభవాని మండలి వద్ద గ్రామ మహిళలు ఘనంగా కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే ఇక్కడ అమ్మవారికి నిత్యపూజలతో పాటు నిత్యాన్నప్రసాద వితరణ కార్యక్రమం ప్రతి రోజు గ్రామ పెద్దల సహకారంతో యూత్ అంత కమిటీగా ముందుకు వచ్చి ఇట్టి వార్షికోత్సవాలను విజయవంతం చేయడానికి అహర్నిశలు రాత్రి పగలు తేడా లేకుండా చిన్న పెద్ద అంత మండపం వద్దే ఉంటూ, ప్రతి రోజు ఒక పండగల చిన్న పిల్లల ఆటపాటలతో,మహిళల బతుకమ్మ సంబరాలతో, పెద్ద మనసుల భజనతో అమ్మవారిని భక్తి శ్రద్ధలతో పూజిస్తున్నారు.



## గ్రామీణాభివృద్ధి సంస్థ, మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ కార్యక్రమము

### - ప్రకృతికే అందం మన బతుకమ్మ సంబరము

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ అక్టోబర్ 8, సూర్య మేజర్ న్యూస్**

కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో గ్రామీణాభివృద్ధి సంస్థ, మహిళా,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం బతుకమ్మ



పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ బతుకమ్మకు పూజ కార్యక్రమం నిర్వహించి బతుకమ్మ పండుగ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయా శాఖల మహిళా ఉద్యోగుల అందరితో కలిసి ఆట పాటలతో ఆడి పాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రకృతికే అందం మన బతుకమ్మ సంబరమని ఇలాంటి బతుకమ్మ పండుగను కలెక్టర్ కార్యాలయంలో జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. మహిళ ఉద్యోగులు ఆనందంగా ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొని కలెక్టరేట్ కు కొత్త శోభను తీసుకువచ్చారని అన్నారు. జిల్లా ప్రజలందరికీ బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, డి ఆర్ డి ఓ విజయలక్ష్మి, సీడీపీవో నాగమని, డ్వాక్రా గ్రూప్ మహిళలు , ఇతర శాఖల అధికారులు, అన్నిశాఖల మహిళా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జన్నారంలో బిజెపి విజయోత్సవ ర్యాలీ

### -పాల్గొన్న సిర్పూర్ ఎమ్మెల్యే హరీష్ బాబు

**జన్నారం, అక్టోబర్ 08, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండల కేంద్రంలో మంగళవారం రాత్రి 7 గంటలకు బిజెపి కార్యకర్తలు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. హర్యానా రాష్ట్రంలో ఎన్నికల ఫలితాలు వెలువడిన సందర్భంగా బిజెపి పార్టీ ముచ్చటగా మూడోసారి విజయం సాధించడం పట్ల మండల బిజెపి నాయకులు టపాకాయలు పేల్చి, సంబరాలు జరుపుకున్నారు. ఈరోజు వారసంత కావడంతో ప్రజలు విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీలో సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు పాల్గొని ధర్మారం చౌరస్తా వద్ద ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ రోజురోజుకు ప్రజలు బిజెపి పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని 2028లో తెలంగాణలో జరిగే ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ ర్యాలీలో మండల బిజెపి అధ్యక్షులు గుండవరపు మధుసూదన్ రావు, జిల్లా కార్యదర్శి కొంతం శంకరయ్య, బెదర గోపాల్ , ఎరుకల రమేష్ గౌడ్, రాగుల సూర్యం, ముదుగు ప్రవీణ్ , గోలి చందు , అప్పాల జలపతి, మందపల్లి వీరాచారి, తదితరులు పాల్గొన్నారు.



## కమీషనరేట్ పరిధిలోని విద్యార్థిని విద్యార్థులకు, యువతకు ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిమ్ పోటీలకు ఆహ్వానం

### - పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్

**మంచిర్యాల ప్రతినిధి,08అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్**

శాంతి భద్రతల , సమాజ రక్షణలో తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా పెట్టి, పోరాడి వీరమరణం పొందిన అమర పోలీసుల జ్ఞాపకార్థం అక్టోబర్ 21 నాడు జరుగు " పోలీస్ ఫ్లాగ్ డే " సందర్భంగా పోలీస్ రిలేటెడ్ అంశం మీద ఫోటో గ్రఫీ, షార్ట్ ఫిలిం తీయడానికి రామగుండము పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలో ఆసక్తి గల యువతక ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు ముందుకు రావాలని పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే తీసిన (3) ఫోటోలు,తక్కువ నిడివి (3 నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈనెల 20 వతేదీ సాయంత్రంలోగా కమీషనరేట్ పోలీస్ కార్యాలయంలో ఎస్బిబి ఇన్స్పెక్టర్ కార్యాలయం లేదా పోలీస్ పిఆర్వో కి అందజేయాలన్నారు. ఇట్టి షార్ట్ ఫిలిం 3 నిమిషాలు మించకూడదు, 10/8 సైజ్ ఫోటోలను ,షార్ట్ ఫిలింను పెన్ డ్రైవ్ లో మీ యొక్క పూర్తి వివరాలతో అందజేయాలని, కమీషనరేట్ స్థాయిలో సెలెక్ట్ అయిన మూడు షార్ట్ ఫిలింలను, ఫోటోలను రాష్ట్ర స్థాయి పోటీల గురించి డీజీపీ ఆఫీస్ హైదరాబాదుకు పంపించడం జరుగుతుందన్నారు.మరిన్ని వివరాల కోసం 8712656596, 8712656587 నెంబర్ల ద్వారా సంప్రదించాలన్నారు.




### హర్యానా రాష్ట్రంలో బిజెపి గెలుపుతో

## మంచిర్యాల బిజెపి ఆధ్వర్యంలో సంబరాలు

**మంచిర్యాల టౌన్,08అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్**

హర్యానా రాష్ట్ర ఎన్నికల ఫలితాల్లో బీజేపీ పార్టీ మూడో సారి అధికారంలోకి రావడంతో బీజేపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి ఆధ్వర్యంలో మంచిర్యాల పట్టణంలోని ముఖరం చౌరస్తాలో మంగళవారం గెలుపు సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వాన్ని , హర్యానాలో బీజేపీ ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా చేస్తున్న అభివృద్ధి సంక్షేమాన్ని విశ్వసించి ఆ రాష్ట్ర ప్రజలు మరొకసారి బీజేపీ పార్టీకి పట్టం కట్టారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గెలుపు కోసం ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు నమ్మకుండా అభివృద్ధికి , సంక్షేమానికి ఓటు వేశారని అన్నారు. మోదీ నాయకత్వంలో ప్రజలకు సంక్షేమం ,అభివృద్ధిలో భారత దేశం వికసిత్ భారత్ దిశగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్రంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థులకు ప్రజలు పట్టం కడతారని అదే విధంగా 2028 ఎన్నికల్లో బీజేపీ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తం జాజు, ఎనగందుల కృష్ణ మూర్తి, బొద్దు రఘునందన్, గోలి రాము, పేరం రాజయ్య, రాకేష్ రెన్వా, మట్టపల్లి జయరామ రావు, పచ్చ వెంకటేశ్వర్లు, బొద్దున మల్లేష్, నాగుల రాజన్న, రెడ్డిమల్ల అశోక్, స్వప్న రాణి, స్వాతి, శారద దేవి, అమీరుశెట్టి రాజు, అర్జున్, రాజమౌళి, బింగి సత్యనారాయణ, రాజ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

